శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## వరద బాధితులకు లక్ష రూపాయలు విరాళం అందజేసిన గుండ్లపల్లి



**కావలి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** వరద బాధితుల సహాయార్ధం కావలి టిడిపి సీనియర్ నేత, ప్రముఖ రియల్టర్ గుండ్లపల్లి మురళీయాదవ్ లక్ష రూపాయలు విరాళం అందజేశారు. గురువారం విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాసయాదవ్‌కు విరాళపు చెక్కును అందజేశారు. ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌బాబు, అచ్చెన్నాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసయాదవ్ ప్రశంసలు అందుకున్నారు. కావలి గుండ్లపల్లి మురళియాదవ్ వరద బాధితులకు లక్ష రూపాయలు విరాళం అందజేయడంతో కావలి పట్టణంలోని పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

## గణేష్ ఘాట్ సర్వం సిద్ధం



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** నెల్లూరు గణేష్ ఘాట్‌లో జరుగుతున్న పనులను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పనులు శరవేగంగా పూర్తి చేయాలంటూ తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా అనుమతులు తీసుకోవాల్సిందే, అందరూ కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అంగరంగ వైభవంగా కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా అందరం ఒకే రోజు గణనాథుని నిమజ్జనం నిర్వహిస్తున్నామన్నారు. ఒక్క నెల్లూరు నగరం రూరల్ నియోజకవర్గం నుంచి కాకుండా కోవూరు, సర్వేపల్లి ప్రాంతాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి గణేష్ ఘాట్‌లో నెల్లూరు చెరువులో ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి పాదాల చెంత ఈ గణేష్ నిమజ్జనాన్ని ఒక కన్నుల పండుగగా నిర్వహిస్తామన్నారు. భాగ్య నగరం హైదరాబాద్ తరహాలో నెల్లూరు నగరంలో కూడా ఒకే రోజు సామూహిక నిమజ్జనానికి పిలుపుఇచ్చారు. 3వ సంవత్సరం కూడా గణేష్ ఘాట్ ఏర్పాట్లను పర్యవేక్షించే అవకాశం నాకు ఇచ్చిన నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు పిట్టి సత్య నాగేశ్వర్ రావు, గౌరవ అధ్యక్షులు బయ్యా వాసు, సభ్యులు వేలూరు మహేష్, మోహన్ రావు, శ్రీనివాసులు, మండ్ల ఈశ్వరయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కాకాణితో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి భేటీ



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 5, ప్రభాత వార్త** నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో భేటీ అయ్యారు. నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్ కాకాణి క్యాంపు కార్యాలయంలో గురువారం నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపైన కొద్ది సేపు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపి స్టేట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, మాజీ ఏఎంసి చైర్మన్ ఏసు నాయుడు తదితరులు ఉన్నారు.

## విద్య, హాస్టల్స్ సదుపాయాలు పై దృష్టి పెట్టండి



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఇంచార్జి సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న తరువాత సోషల్ వెల్ఫేర్ కార్యలయంలో బుధవారం ఏఎస్‌డబ్ల్యులకి సమావేశం నిర్వహించారు. హాస్టల్స్, ఎడ్యుకేషన్ సంబంధించిన ఉన్నతమైన మౌలిక వసతులు తాగు నీరు, విద్య, వైద్యం, టాయిలెట్స్, పేరెంట్స్ మీటింగ్స్ తదితర విషయాలు గురించి చర్చించి అనంతరం చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన విజిలెన్స్ ఎస్పి



**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పిగా పిఆర్ రాజేంద్రకుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో నెల్లూరు రైల్వే డిఎస్పిగా, సిఐడి ఏఎస్పిగా ఆయన పనిచేసి ఉన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు.

## వరద భాదితులను ఆదుకోండి



**కందుకూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** వరదల్లో చిక్కుకుని తిండి నీరు లేక అల్లాడుతున్న విజయవాడ ప్రజలను ఆదుకొనుటకు జరిగే సహాయ సహకారాల్లో వైసీపీ శ్రేణులు, స్వచ్ఛంద సేవా సంస్థలు పాల్గొనాలని కందుకూరు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. వైసీపీ అధినేత పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే వరద బాధితులను ఆదుకునే సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. కందుకూరు వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి వరద బాధితులకు సహాయాన్ని అందించడం అభినందించదగ్గ విషయమని ఆయన అన్నారు. వరద ప్రాంతంలో చిక్కుకున్న ప్రజలను మానవతా దృక్పథంతోటి అందరూ ఆదుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

## వరద బాధితుల్ని పరామర్శించిన మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** విజయవాడ 17వ వార్డు డివిజన్‌లో వరద బాధితుల్ని గురువారం మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిలు పరామర్శించారు. ఇంటింటికి వెళ్లి ఆహార ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిబిరాన్ని సందర్శించి నిర్వాసితులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ డివిజన్‌లో వరద బాధితులకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టడంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి నిమగ్నమయ్యారు. వరద ముంపు ప్రాంతాలలో పారిశుధ్య పనులను వేగవంతం చేయించారు. పూర్తి స్థాయిలో అన్ని కోణాల్లో సహాయ చర్యలు అందించడంలో ఎమ్మెల్యే దగుమాటి చేస్తున్న కృషి పట్ల పలువురు ప్రశంసించారు.

## వరదబాధితుల సహాయార్థం రిటైర్డు రెవెన్యూ ఉద్యోగుల దాతృత్వం



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** విజయవాడలోని వరద బాధితుల సహాయార్ధం నెల్లూరు జిల్లా రిటైర్డు రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు తమ దాతృత్వం చాటుకున్నారు. గురువారం సాయంత్రం కలెక్టర్ వారి చాంబర్‌లో సిఎం సహాయనిధికి రూ. 1,10,116 చెక్కును జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు అందించారు. అలాగే అసోసియేషన్ ట్రెజరర్ నంబూరు మస్తానయ్య మరో రూ. 15 వేల చెక్కును సిఎంఆర్ఎఫ్‌కు జమ చేయాలని కలెక్టర్‌కు అందించారు. ఈ సందర్భంగా వరద బాధితలను ఆదుకునేందుకు ముందుకొచ్చిన రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముత్యం నరసింహులు, ప్రధాన కార్యదర్శి దూర్జటి వెంకట సుధాకర్ రావు, ట్రెజరర్ నంబూరు మస్తానయ్య, వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్ రావు, వి. కృష్ణారావు, రామలింగేశ్వర రావు, అక్కరాజు మధుసూధన్ రావు, ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, సెప్టెంబర్5, ప్రభాత వార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి గురువారం సాయంత్రానికి 15,500క్యూసెక్కుల వంతున వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో 41.8టిఎంసిలకు నీటిమట్టం చేరుకుంది. జలాయశం నుంచి దిగువకు ఎన్ఎఫ్‌సి కెనాల్‌కు 5క్యూసెక్కులు, పెన్నా డెల్టాకు 1050క్యూసెక్కులు, కండలేరు వరదకాలువకు 2వేలు క్యూసెక్కుల వంతున దిగువకు నీటిని విడుదలచేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలో 94.592 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయ అధికారులు తెలిపారు.

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని ఉపాధ్యాయులు స్ఫూర్తిగా తీసుకోవాలి



### విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయులే మార్గనిర్దేశకులు కావాలి
### మా అమ్మకూడా టీచర్.. ఆమె స్ఫూర్తితోనే ఐఏఎస్ సాధించా
### జిల్లా కలెక్టర్ ఆనంద్
### ఘనంగా గురుపూజోత్సవ దినోత్సవ వేడుక





**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో గురుపూజోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో తిక్కన ప్రాంగణంలో గురుపూజోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రుల తర్వాత గురుస్థానం ఉపాధ్యాయులకు ఇస్తారన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు చిన్నప్పటి నుండి మంచి మార్గం చూపి ఉన్నత స్థాయికి వచ్చే విధంగా తీర్చిదిద్దాలన్నారు. కేరళ రాష్ట్రంలో చిన్న గ్రామంలో చదువుకున్నానని, తన తల్లిఉపాధ్యాయురాలు అని పాఠశాలలోని ఉపాధ్యాయుల సూచన మేరకు ఐఏఎస్ సాధించానని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రాథమికంగా 60 జిల్లాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో నెల్లూరు జిల్లాను ఎంపిక చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. విద్యా రంగాన్ని అభివృద్ధి చేసే దిశలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా గురుపూజోత్సవం పురస్కరించుకుని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.

**ఎస్టి పిల్లల విద్యాభివృద్ధికి చర్యలు తీసుకోవాలి – సోమిరెడ్డి :** సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్టి పిల్లల విద్యాభివృద్ధికి భవిష్యత్తుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యను అందించి సక్రమమైన మార్గంలో నడిపించాలన్నారు. విద్యార్థులకు గురువును మించిన దైవం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అధిక శాతం నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. త్వరలో ప్రభుత్వం డిఎస్‌సి ద్వారా ఉపాధ్యాయుల నియామకం చేపట్టడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు పేద పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గురుపూజోత్సవం సందర్భంగా అవార్డులు తీసుకుంటున్న ఉపాధ్యాయులు రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో భవిష్యత్తులో అవార్డులు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ పొట్లూరి స్రవంతి మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల తర్వాత గురుస్థానం వారి మనసులో ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు చిన్ననాటి నుండి మార్గదర్శకంగా నిలబడాలన్నారు. ముందుగా గురుపూజోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, ఎమ్మెల్సీ నగర మేయర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 60 మందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి పివి రామారావు, విద్యాశాఖ ఏపిసి ఉషారాణి, వయోజన విద్య డిడి ఆజాద్, పలువురు మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ టీచర్.. హెచ్ఎం.. మాకొద్దు

### పాఠశాల ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన



**కోవూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** సమాజ నిర్దేశకులైన ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలికి తీసి వారిని మంచి మార్గంలోకి పయనింపజేసే వారు ఉన్న ప్రస్తుత తరుణంలో కొంతమంది ఉపాధ్యాయులు చేస్తున్న తీరు ఉపాధ్యాయ లోకానికే మచ్చ తెచ్చే విధంగా మారింది. సక్రమంగా పాఠశాలకు రాడు. వచ్చినా మద్యం మత్తులో వస్తాడు.. చొక్కా విప్పేసి పాఠశాలలో నిద్రిస్తాడు.. ఏమైనా అడిగితే తమను ఇష్టానుసారంగా కొట్టడమే కాకుండా తమ పట్ల అస భ్యకరంగా ప్రవర్తిస్తున్న ఓ తెలుగు ఉపాధ్యాయు డు తీరును నిరసిస్తూ గురువారం ఉపాధ్యాయ దినోత్సవం వేళ కోవూరు మండలం గుమ్మలదిబ్బ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాల విద్యాకమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్ర మం చేపట్టారు. గత సంవత్సరం ఈ పాఠశాలకు కొత్తగా వచ్చిన తెలుగు ఉపాధ్యాయుడు ఆశించిన మేరతమ విద్యార్థులకు తెలుగులో సైతం బోధన ఇ వ్వలేకపోతున్నాడని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చే స్తున్నారు. బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించ డం, తన ఇష్టానుసారంగా కొట్టడం క్లాస్‌రూమ్‌లోనే చొక్కా విప్పి పడుకోవడం వంటి చేష్టలు చేస్తున్నాడ ని, ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కు తెలియజేసినా ఆమె కూడా ఆ ఉపాధ్యాయునికే వత్తాసు పలుకుతున్నారని తల్లిదండ్రులు పేర్కొన్నారు. బాగా చదువు చెప్పే ఉపాధ్యాయులను సర్ప్లస్ పేరుతో వేరే పాఠశాలకు బదిలీ చేయడం దారుణమ న్నారు. ఇటువంటి ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యా యులు తమకు వద్దంటూ గురువారం పాఠశాల ఎ దుట పెద్దఎత్తున ఆందోళన చేపట్టి నినాదాలు చేశా రు. ఉన్నతాధికారులు వచ్చి తమ సమస్య పరిష్కా రం అయ్యే వరకు తమ నిరసనను ఆపేది లేదని వి ద్యార్థుల తల్లిదండ్రులు భీష్మించుకున్నారు. విద్యాక మిటీ చైర్మన్ సైతం ఈ విషయాన్ని ఎన్నిసార్లు హెచ్ఎం దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపో యిందని ఆవేదన వ్యక్తం చేసింది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తమ పాఠశాలను ఆకస్మికం గా పరిశీలించాలని వారు వేడుకుంటున్నారు.

## మార్ట్ గేజ్ విడుదల పేరిట మహామోసం



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** రాష్ట్రంలోని నెల్లూరు ఒంగోలు గుంటూరు తదితర పలు కార్పొరేషన్లలో మార్ట్ గేజ్ విడుదల పేరిట భారీ అవినీతి చోటుచేసుకుందని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ ఆధారాలతో సహా గురువారం ఆయన జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని పలు కార్పొరేషన్లలో మార్ట్ గేజ్ విడుదల పేరిట భారీ అవినీతి చోటు చేసుకుందన్నారు. వైసిపి నేతలు ఐఏఎస్ అధికారులతో కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా ఈ ప్రక్రియను నిర్వహించారన్నారు. నెల్లూరుకు సంబంధించి ఐఎఫ్ అధికారులుగా పనిచేసిన హరిత వికాస్ మర్మట్, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు నిబంధనలు తుంగలో తొక్కి మార్ట్ గేజ్ విడుదల పేరిట భారీగా అవకతవకలకు పాల్పడ్డారన్నారు. డబ్బులు ఇస్తే కార్పొరేషన్‌లో ఏ తాకట్టు నైనా రిలీజ్ చేసేస్తారన్న ఆనం వెంకటరమణారెడ్డి అటువంటప్పుడు ఇక నిబంధనలు ఎందుకని ఇంత మొత్తం ఇస్తే ఈ పని చేస్తామని కార్పొరేషన్‌లో బోర్డు పెట్టాలన్నారు. ఒక్క నెల్లూరు కార్పొరేషన్‌లోనే 72 మార్టిగేజ్ రిలీజ్ చేయడం వలన 65 కోట్లు కార్పొరేషన్‌కు నష్టం వాటిల్లందన్న ఆయన తప్పు అయ్యేది అధికారులు చేస్తే, వారి సంతకాలు ఫోర్జరీ చేసి ఇతరులు ఆ పని చేశారని చెబుతుండడం విడ్డూరంగా ఉందన్నారు. నెల్లూరు కార్పొరేషన్‌లో ఇంత పెద్ద ఇంత పెద్ద ఎత్తున అవినీతి జరిగి కేసు కూడా నమోదు అయితే ఆ శాఖ అధికారులు నామమాత్రంగా కూడా విచారణ చేపట్టకపోతుండడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ కేసుకు సంబంధించి విచారణ చెప్పిన డిఎస్పికి తనకు దొరికిన ఆధారాలు కూడా దొరకలేదా అంటూ ఆనం వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు. మార్ట్ గేజ్ పేరిట అవినీతి జరిగిన ఇంకా వంద ఫైల్స్ ఉన్నాయన్న ఆయన తాను డ్యాష్‌బోర్డు ద్వారా వాటిని తీసుకున్నానన్నారు. కార్పొరేషన్‌లో అవినీతికి ప్రధాన కారణం ఐఏఎస్ అధికారులు హరిత, వికాస్ మార్మాత్ అసిస్టెంట్ కమిషనర్ చిన్నడు ప్రధాన కారణమన్న ఆనం వెంకటరమణా రెడ్డి తప్పు చేసిన బిల్డర్ల మీద కేసులు ఎందుకు పెట్టలేదో చెప్పాలన్నారు. కనీసం కార్పొరేషన్ ఉద్యోగి కాకపోయిన కార్పొరేషన్ల మోర్టిగేజ్ రిలీజ్ చేసాడు. రోడ్లో పోయేవాళ్ల సంతకం పెడితే రిజిస్ట్రేషన్, మున్సిపల్ కమిషనర్ అధికారులు రిలీజ్ చేసి కోట్లు సంపా దించరన్నారు. కార్పొరేషన్‌లో దో వి డి కి పా ల్ప డి న దో పి డి దారు లపై కేసు నమో దు చేసి అరెస్టు చేయాలన్న ఆయన నెల్లూరు కార్పొరేషన్‌లో త్వరలో ఫైర్ ఆక్సిడెంట్ జరిగే అవకాశం ఉందని వెంటనే కలెక్టర్ తనిఖీలు చేపట్టకపోతే కీలక ఆదారాలు అగ్నికి ఆహుతి అయిపోతాయన్నారు. నెల్లూరు కార్పొరేషన్‌లో జరిగిన స్కామ్‌లోఉన్న వైసిపి నాయకులు, ఐఏఎస్ అధికారులందరికీ శిక్ష పడాల్సిందేనని పేర్కొన్న ఆయన ఇందుకు సంబంధించిన ఆధారాలన్నీ కలెక్టర్‌కు అందజేశామన్నారు. వారం రోజుల్లో దీనిపై చర్యలు లేకుంటే హైకోర్టును ఆశ్రయిస్తామని ఆనం వెంకటరమణారెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## రహదారుల అభివృద్ధికి సహకరించండి



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా పరిధిలోని కోవూరు నియోజకవర్గంలో రూ. 49 కోట్ల అంచనాతో బుచ్చి – ఉటుకూరు రహదారి అభివృద్ధికి సహకరించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కేంద్ర రహదారుల అభివృద్ధి విభాగం డైరెక్టర్ జనరల్ సారంగిని కోరారు. గురువారం ఢిల్లీలోని డైరెక్టర్ జనరల్ కార్యాలయంలో సారంగిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపి వేమిరెడ్డి ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం జిల్లా రహదారుల అభివృద్ధికి సంబంధించి వినతి పత్రాన్ని ఆయనకు అందించారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని బుచ్చి – ఉటుకూరు రహదారిని అభివృద్ధి చేయాల్సిన ప్రాధాన్యాన్ని ఎంపి ఆయనకు వివరించారు. ఇదే విషయమై కేంద్ర హైవేలు, రోడ్లు రవాణా శాఖమంత్రి నితిన్ గడ్కరీకి కూడా వివరించినట్లు తెలిపారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఛీఫ్ ఇంజనీర్, జాతీయ రహదారులు, సిఆర్ఎఫ్ ఈ ప్రతిపాదనను 2024 – 25 సంవత్సరంలో సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ పథకం కింద ఆమోదించినట్లు వివరించారు. ప్రస్తుతం 2024 – 25 సంవత్సరానికి సిఆర్ఐఎఫ్ పథకం కింద పరిపాలనా ఆమోదం పొందారని వీలైనంత త్వరగా పనిని పూర్తి చేయమని సంబంధిత అధికారులను ఆదేశించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బుచ్చి – ఉటుకూరు రోడ్డు ఒక ముఖ్యమైన రాష్ట్ర రహదారి అని, ఇది మూడు మండల కేంద్రాలను అంటే బుచ్చిరెడ్డిపాలెం, కొడవలూరు, విడవలూరు ఎన్‌హెచ్ – 67 , ఎన్‌హెచ్ – 16లను కలుపుతుందన్నారు. ఈ రహదారి ద్వారా తీరప్రాంత గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం ఏర్పాటు అవుతుందన్నారు. వ్యవసాయ, ఆక్వా ఉత్పత్తులను సమీప మార్కెట్‌లకు రవాణా చేయడానికి, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మత్స్యకారులను తరలించడంతో ఉపయుక్తంగా ఉంటుందని వివరించారు. కాబట్టి ఎంతో ప్రాధాన్యం ఉన్న ఈ రహదారి అభివృద్ధికి సహకరించి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు.

## కష్టపడుతూ ఉంటే విమర్శలా



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** వరద ప్రభావిత ప్రాంతాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రులందరూ కష్టపడి బాధితులకు సేవలు అందిస్తుంటే మాజీ మంత్రి రోజా విమర్శిస్తుండడాన్ని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి తప్పుపట్టారు. గురువారం ఆయన నెల్లూరు కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడుతూ ప్రజలు వరదలతో ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి తనయుడు మంత్రి నారా లోకేష్ హైదరాబాదులో ఉన్నాడంటూ రోజా విమర్శలు విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల్లో ఓడిపోయిన రోజాకు బుద్ధి రాలేదన్న ఆయన నగరి నియోజకవర్గాన్ని పూర్తిగా వదిలేసి ఇటలీలో బిగుతు దుస్తులు వేసుకొని తిరుగుతున్న రోజా తమ పార్టీ వారిని విమర్శిస్తుండడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రితో పార్టీ నేతల వరద బాధితులకు సేవలందిస్తున్నారన్న వెంకటరమణారెడ్డి వారిని కూడా విమర్శిస్తుండడం దారుణమన్నారు. వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి మొక్కుబడిగా బాధితులను ఓదారుస్తున్నారని ఆయన చెప్పేది ఎవరికీ అర్థం కావడం లేదన్నారు.

## ఏకలవ్య పాఠశాల సమస్యల పరిష్కారానికి తొలి అడుగు



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాకు ఎంతో ప్రత్యేమైన ఏకలవ్య పాఠశాలలో తిష్ట వేసిన అనేక సమస్యలను తక్షణమే పరిష్కరించి గిరిజనాభివృద్ధికి బాటలు వేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కేంద్ర గిరిజనాభివృద్ధి శాఖ మంత్రి జుయల్ ఓరమ్‌ని కోరారు. ఇటీవల కేంద్రమంత్రి జుయల్ ఓరమ్ సూచన మేరకు నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరులోని కొడవలూరు మండలం చంద్రశేఖర పురంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించి అక్కడ ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి కావాల్సిన వసతులను తెలుసుకున్నారు. ఈ సమస్యలను తప్పకుండా కేంద్రమంత్రి జుయల్ ఓరమ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని నాడు ఎంపి స్పష్టం చేశారు. అనుకున్నదే తడవుగా గురువారం ఢిల్లీ వెళ్లిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కేంద్ర గిరిజనాభివృద్ధి శాఖ మంత్రి జుయల్ ఓరమ్‌ని ఆయన కార్యాలయంలో కలిసి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఏకలవ్య పాఠాశాలలో ఉన్న సమస్యలపై కేంద్రమంత్రికి సవివర నివేదికను అందించారు. పాఠశాలలో తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వేధిస్తోందని తెలుగు తెలిసిన వ్యక్తులను నియమిస్తే విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని కేంద్ర మంత్రికి వివరించారు. ఆయా విభాగాలకు పర్మనెంట్ స్టాఫ్‌ను నియమించాలని కోరారు. అలాగే నాన్ టీచింగ్ స్టాఫ్ సరిపడా లేకపోవడంతో ఉన్నవారిపై ఒత్తిడి అధికంగా ఉందని, అకౌంటెంట్ దగ్గరి నుంచి స్వీపర్ల వరకు వెంటనే నియమించాల్సిన అవసరం ఉందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఆగిపోయిన ఇండోర్ స్టేడియాన్ని వెంటనే పూర్తి చేయించి విద్యార్థులను మేలు చేయాలని కోరారు. విద్యార్థులకు డైనింగ్ హాలు లేకపోవడంతో చెట్ల కిందే భోజనాలు చేస్తున్నారని, నిర్మాణం పూర్తయిన డైనింగ్ హాలు వెంటనే ప్రారంభం అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల హాస్టల్ చాలా చోట్ల దెబ్బతిందని, వెంటనే కిటికీలు, ఇతర నిర్మాణాలు పూర్తి చేస్తే మేలు జరుగుతుందని చెప్పారు. అలాగే ఏదైనా ఎమర్జెన్సీ సమయాల్లో విద్యార్థులను తీసుకెళ్లేందుకు ఒక వాహనం కూడా ఏర్పాటు చేయించాలని కోరారు. దాంతో పాటు పాఠశాల ఆవరణం చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్ పలుచోట్ల ధ్వంసమైందని వెంటనే దానికి మరమ్మతులు చేపట్టాలని వివరించారు. ఎంపి దృష్టికి తీసుకెళ్లిన సమస్యలపై కేంద్రమంత్రి జుయల్ ఓరమ్ సానుకూలంగా స్పందించారు. అనేక సమస్యలను వెలుగులోకి తెచ్చిన ఎంపికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఎంపి తెలిపిన ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు. ఏకలవ్య పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు తప్పకుండా కృషి చేస్తామని, గిరిజనాభివృద్ధికి పాటుపడతామని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**చేజర్ల సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 6 మంది ఉపాధ్యాయ ,ఉపాధ్యాయులను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల విద్యాశాఖ ఆద్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఇఒ 2 మస్తానయ్య,తెలుగుదేశం పార్టీనాయకులు మాజీ ఎంపిపి రావి పెంచలరెడ్డి మండల టిడిపి అద్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు ఉత్తమ ఉపాధ్యాయులను మండల పరిషత్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన తూర్పుపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు షేక్.సాధిక్ , చేజర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల వై.మంజూషా, ఆదూరుపల్లి ప్రాథమిక పాఠశాల ఎం.వెంకట్రావ్,కొలపనాయుడుపల్లి ప్రాథమిక పాఠశాల జి.సుమతి, కాకివాయి ప్రాథమిక పాఠశాల ఎన్ మహేశ్వర్‌రెడ్డి,చిత్తలూరు ప్రాథమిక పాఠశాల పి.వి బాల సుబ్రమణ్యం, చేజర్ల మండలం ఉత్తమ ఉపాధ్యాయ ,ఉపాధ్యాయినిలుగా ఎంపిక కావడంతో వారిని ఉపాధ్యాయ సంఘాలు పలువురు ఘనంగా సన్మానించారు.ఎంఇఒ 2 మస్తానయ్య మాట్లాడు తుఉపాధ్యాయలు సేవా దృక్పదంతో పనిచేస్తున్నారని ప్రభుత్వ పాఠశాల బలోపేతంకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని తెలియ జేశా రు.తల్లిదండ్రుల తరువాత గురువుకు అంత ప్రాదాన్యత ఉందని విద్యార్ది దశ నుండి క్రమశిక్షణ నేర్పిస్తు సమగ్రమైనటువంటి శిక్షణ మనకు నేర్పించేంది గురు వేనని వారు కోనియారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ విజయ లలితా, ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు పాల్గోన్నారు.

## హైస్కూల్లో గురుపూజోత్సవం



**మనుబోలు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** మనుబోలు హైస్కూల్లో గురువారం గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రజా పరిషత్ బాలుర హైస్కూల్లో హెచ్ఎం కే.డేవిడ్‌ను గూడూరు మారుతి షోరూమ్ యాజమాన్యం సత్కరించింది. స్థానిక స్టేట్‌ఆఫ్ ఇండియా మేనేజర్ తెలుగు ఉపాధ్యాయులు సీహెచ్ మల్లిఖార్జునరావును సన్మానించారు. పాఠశాల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా సైన్సు ఉపాధ్యాయుడు ఎం.రాదయ్య, గణిత ఉపాధ్యాయుడు కే.మురళీధర్, తెలుగు ఉపాధ్యాయిని ఏ.అన్నపూర్ణలను గురుపూజోత్సవం సందర్భంగా సన్మానించారు.

## కలువాయిలో రక్తదాన శిబిరం



**కలువాయి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కలువాయిలో బివిఎస్ఆర్ జడ్ఎ హైస్కూల్ నందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించు కొని గురువారం రక్తదాన శిబిరాన్ని ఇండియన్‌రెడ్‌క్రాస్ సబ్‌బ్రాంచ్ చైర్మన్ పెం చలపు ల్లయ్య ఆద్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో స్వచ్ఛంధంగా పాల్గోన్న యువకులు, శివసాయి కళాశాల విద్యార్ధులు ఉపాధ్యాయులు 61 యూనిట్లు రక్తాన్ని రెడ్ క్రాసుకు అందజేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌డి అబ్బాస్ అలీ, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## కలువాయి ఎస్ఐని కలిసిన కూటమి నాయకులు



**కలువాయి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** కలువాయిలో నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సుమన్ ను గురువారం కూటమి నాయకులు మర్యాదపూ ర్వకంగా కలిసి సన్మానించారు. మండలంలో శాంతిభద్రల విషయమై ఈ సందర్బంగా ఆయన తో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు పార్టీ మండలాధ్యక్షులు గోనుగుంట వెంకటేశ్వర్లునాయుడు, ప్రధాన కార్యదర్శి పీర్ల సోమయ్యయాదవ్, జగదల్‌నాయుడు, జనసేన పార్టీ మండలాధ్యక్షులు పెరంకొండ మనోహార్, హరిప్రసాద్,గ్రంధి సురేష్, తదితరులు పాల్గోన్నారు.

## దామరమడుగులో పౌష్టికాహార వారోత్సవాలు



**బుచ్చి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామర మడుగు పల్లిపాళెంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సూపర్‌వైజర్ ఉమా పరి శీలించారు.ఈ సమావేశంలో గర్భవ తులు, బాలింతలు పాల్గోన్నారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ ఉమా వారికి పలు సూచనలు ఇచ్చారు .గర్భవ తులకు,బాలింతలకు పౌష్టికాహారం చాలా అవసరమని అన్నారు. ప్రభుత్వం బాలామృంతం కూడా అందజేస్తుందని తెలిపారు. గర్భవతులు, బాలింతలు తప్పకుండా అంగన్‌వాడీ కార్యకర్తల సూచ నలు తీసుకోవాలని అన్నా రు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శేష మ్మ, ఆషా జి.అరుణ, హెల్ఫర్ తదితరులు పాల్గోన్నారు.

## విజయవాడ వరద బాధితులకు సీపీఎం పార్టీ విరాళాలు సేకరణ




**మనుబోలు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మనుబోలులో గురువారం ఉదయం విజయవాడ వరద బాధితు లకు సీపీఎం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఆ పార్టీ నాయకులు కటికాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఫ్లెక్సీలు చేతబట్టి నినాదాలు ఇస్తూ ఎర్రజెండాలతో పలు నివాసాలు, గృహాలు, దుకాణాలు సూపర్ మార్కెట్లో విజయవాడ వరదబాధితులను ఆదుకుందామంటూ విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడుతూ విజయవాడ నగరం వరదల్లో చిక్కుకుందని, అక్కడ వరద బాధితులను ఆదుకోవడం మన విధి అని విజ్ఞప్తి చేశారు. తమ పార్టీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించేందుకు వెళ్లిన ప్రతి ఒక్కరూ దారాళంగా విరాళాలు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు తలారి దేవదానం, బి.భాస్కర్, ఏ.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వినాయకచవితికి ముస్తాబవుతున్న పల్లెలు

**మనుబోలు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** వినాయక చవితికి పల్లెలు ముస్తాబవుతున్నాయి. శనివారం వినాయక చవితి జరుపుకునేందుకు పలు గ్రామాల్లో వినాయక ప్రతిమలు పెట్టేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. వినాయక చవితిని ఘనంగా నిర్వహించేందుకు వినాయక కమిటీ ఆధ్వర్యంలో పలు కూడళ్లలో ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. మరొక పక్క వర్షం ఎక్కడా కురిసి ఇబ్బంది పడతామోనని నిర్వాహకుల్లో భయం పట్టుకుంది. విజయవాడ వరద బాధితుల ఘటన ఈసారి వినాయక చవితిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అక్కడ వరదల్లో చిక్కుకున్న అనేక మందికి పలువురు సంఘీభావం తెలుపుతూ కొద్దిగా వినాయక ఉత్సవాల్లో వేగం తగ్గింది. అనేక మంది విజయవాడ వైపు దృష్టి సారించి వారికి అండగా సాయం చేసేందుకు ఆ పనుల్లో మునిగి ఉన్నారు.

## గణేష్ నిమర్జన ఘాట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జనసేన నేతలు



**నెల్లూరు,సెప్టెంబరు5 ప్రభాత వార్త - విద్య:** వినాయకచవితి పర్వదినం సందర్భంగా గురువారం నగరంలోని స్థానిక ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆలయం సమీపంలో ఏర్పాటుచేసి గణేష్‌నిమర్జన ఘాట్‌ను జనసేన నేత నూనెమల్లికార్జున యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ ప్రాంతం సర్వాంగ సుందరంగా మారిందన్నారు. గతంలో ఘాట్ ఏర్పాటుచేయ్యాలని ఏ ప్రభుత్వం అనుకోలేదని గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఈ ప్రాంతంలో ఘాట్ ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. ప్రస్తుతం దీని సుందరంగా తీర్ది దిద్దారని, బారీగా పనులు జరుగుతున్నాయన్నారు. ఈనెల11న సమూహిక వినాయక నిమర్జన కార్యక్రమాన్ని అందరూ పాల్గొని విజయవతం చేయ్యాలని , పుర వాసులకు కావాల్సిన అన్నీ ఏర్పాట్లు ఇక్కడ చేయటం జరిగిందన్నారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్ తరహాలో దీనిని అభివృద్ధి చేయటం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరాం, గుర్రం కిషోర్‌బాబు, ప్రసాద్‌యాదవ్, మురళీకృష్ణ, శ్రీనివాసులు, చంటి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్గ నిర్దేశకులు ప్రతి ఒక్కరు గురువులే
## సీఈవో జిజె రావు వెల్లడి



**ముత్తుకూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** మన జీవితంలో మంచి చెప్పే మార్గ నిర్దేశకులు ప్రతి ఒక్కరూ గురువులేనని ఆదాని కృష్ణపట్నం పోర్టు సిఈఓ జిజే రావు వెల్లడించారు. గురువారం పోర్టులో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను కొనియాడారు. మన తల్లిదండ్రులు మొదటి గురువులని అలాగే జీవితంలో మంచి తెలిపే మార్గదర్శికులు ప్రతి ఒక్కరూ గురువులేనని ఆయన పేర్కొన్నారు. మంచి విషయాలను తెలిపే వారి నుంచి నేర్చుకుని ఎదుగుదలకు పునాదాలు వేసుకోవాలన్నారు. జీవితంలో ప్రతినిత్యం విద్యార్థులుగా కొత్త విషయాలు తెలుసుకుంటు జ్ఞానాన్ని పెంచుకుని మంచి పౌరునిగా ముందుకు సాగాలన్నారు. దేనినైనా దొంగలించగలరు కానీ జ్ఞానాన్ని ఎవరూ దొంగలించలేరు అన్నారు. అలాగే ఆదాని కృష్ణపట్నం పోర్టులో వివిధ విభాగాల్లో ట్రైనింగ్ టీచర్స్‌ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. అలాగే ఆదాని వరల్డ్ స్కూల్, ఆదానీ విద్యా మందిర్, పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి, ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఓఓ రాజన్ బాబు, అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ అడ్మిన్ ఏజిఎం గంగా సతీష్, హెచ్‌ఆర్ అసోసియేట్ మేనేజర్ సిహెచ్ శ్రీకాంత్, అడ్మిన్ టీం, హెచ్‌ఆర్ టీంతో పాటు వివిధ విభాగాల హెచ్‌ఓడిలు ఉద్యోగులు తదిత రులు పాల్గొన్నారు.

## ఎన్నికల వరకే రాజకీయాలు పార్టీలకు అతీతంగా ప్రాంతాల అభివృద్ధి



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్‌లో కోటి రూపాయిల నిధులతో సిసి రోడ్లు, సిసి డ్రైన్ల పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బత్తల మంజులలు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కువ నిధులు కేటాయించవల్సిన డివిజన్‌లో ఈ కొత్తూరు ప్రాంతం ఒకటి పనులు వేగవంతంగా పూర్తి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందిస్తామని తెలిపారు. శివారు ప్రాంతాలలో మౌళిక వసతుల కల్పనకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తా అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఆ తరువాత కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా రాజకీయ విభేదాలు పక్కన పెట్టి ప్రాంతాల అభివృద్ధికి అందరం ప్రశాంత వాతావరణంలో పనిచేసుకుందాం అని పిలుపునిచ్చారు. నా లక్ష్యం ఒక్కటే ఎన్‌డిఏ ప్రభుత్వంలో అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలన్నదే నా లక్ష్యంఅన్నారు. గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో ఆర్థికంగా దివాళా తీసిన ఆంధ్రరాష్ట్రాన్ని నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గాడిన పెడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మన్నేపల్లి రఘు, టిడిపి నాయకులు బత్తల కృష్ణ, ఏఎంసి మాజీ చైర్మన్ కూకటి హరిబాబు యాదవ్, యానాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాకలికొండ పిహెచ్‌సిని తనిఖీ చేసిన జిల్లా క్షయ నియంత్రణాధికారి



**వింజమూరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** వింజమూరు మండలం పిహెచ్‌సిని గురువారం జిల్లా క్షయ, కుష్ఠు వ్యాధి నియంత్రణాధికారి డాక్టర్ షేక్ ఖాదర్‌వలి తనిఖీ చేశారు. ఆరోగ్యకేంద్రంలో జరిగే టిబి , లెప్రసీ పరిక్షల గురించి తెలుసుకున్నారు. పిహెచ్‌సి పరిధిలో టిబి, కుష్టు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల వివరాలను తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సూచనలిచ్చారు. ఈకార్యక్రమంలో చాకలికొండ వైద్యాధికారి డాక్టర్ మురళీధర్, సూపర్‌వైజర్లు వెంకటరెడ్డి, షబ్బీర్, సిహెచ్‌ఓ సక్కుబాయి, సిబ్బంది శివకుమార్, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

### అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**దగదర్తి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహా రాన్ని ప్రతి ఒక్కరు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ సూపర్‌వైజర్ సౌజన్య తెలిపారె. కావలి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపివో ఆదేశాల మేరకు గురువారం దగదర్తి మండలంలోని అనంతవరం మెయిన్ అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సౌజన్య గర్భవతులకు, బాలింతలకు, తల్లులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా బిడ్డలు,గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా వుంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు జె.రమాదేవి, డి.నిర్మల, ఆయా జి.క్రిష్ణవేణమ్మ, జియంఎస్‌కె మోళిక,ఆశా బి.సునీత, పిల్లల తల్లులు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## " పోషణ భీ,పడాయి భీ"



**బుచ్చి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రా వ ం క్ర ష్ణా న్ గ ర్ , పూలబావితో, పాతకాశీపాళెం, అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శకుంతల నేతృత్వంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పౌష్టికాహారం యొక్క ముఖ్య ఉద్దేశం వివరించారు.పోషణ మరియు విద్యా అవసరాలను ఒకేసాని తీర్చడం ద్వారా పిల్లలలో జీవిత కాల ఆరోగ్యానికి మరియు అభ్యసనానికి బలమైన పునాది వేయడమే పోషణ బీ పడాయి భీ కార్యక్రమం యొక్క ఉద్దేశం అని తెలిపారు. పోషణ స్థితిని మెరుగు పరచడం పూర్వ ప్రాథమిక విద్యాను బలోపేతం చేయడం అంగన్‌వాడీ కార్యక్రమాలను సమర్ధవంతంగా తీర్చిదిద్దడం తల్లిదండ్రులు మరియు సమసమాజాన్ని చైతన్య పరచడమే ప్రధాన ఉద్దేశం అని వివరించారు.రక్తహీనత,గ్రోత్ గురించి మరియు కాంప్లీమెంటరీ ఫీడింగ్ గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌కె వై లక్ష్మీ వర్కర్స్, వెంకటరమణమ్మ, అరుణ, అంగన్‌వాడీ కార్యకర్తలు డి.కవిత, పి సృజన, పి అనూషా పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినత్సోవ వేడుకలు



**నెల్లూరు,సెప్టెంబరు5 ప్రభాత వార్త-విద్య:** సర్వేపల్లి చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో గురువారం నగరంలోని స్థానిక క్రాంతినగర్ పురపాలక ప్రాథమి కోన్నత పాఠశాలలో ఉపాద్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తోలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూల మాలలు వేసి వివాళులు అర్పించారు. అనంతరం జిల్లాలోని వివిధ పాఠశాలలోల ఉత్తమ ఉపాధ్యాయులుగడా ఎంపికైన వారిని ఆర్టీఓ మలోల పుష్పగుచ్చాలు అందించి , శాలువాలు కప్పి స త్కరించారు.ఈ కార్యక్రమంలో విశ్రాతం ఆర్డీఓ పెంచలరెడ్డి, నెరసం ప్రదాన కార్యదర్శి అన్నపూర్ణ, బాలభవన్ డైరెక్టర్ సుబద్రాదేవి, బ్రాహ్మనసంగం అధ్యక్షులు వాసుదేవరావు, మాజీ కార్పోరేటర్ ఉచ్చి బువనేశ్వరప్రసాద్, దగ్గుపాటి రాధాకృష్ణ ,పల్లం వేణుగోపాల్ , ట్రస్టు నిర్వాహకులు సర్వేపల్లి శివకుమార్, సతీష్‌చంద్ర, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఉత్సవం



**అనుమసముద్రంపేట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీహాజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబే రసూల్ మా హబీబా అమ్మాజాన్(దొరసానమ్మ) గంధమహోత్సవపు జెండా ఉత్సవం (నిషాన్)ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఉర్దూ కాలమానం ప్రకారం రబ్బీవులవ్వల్‌నెల పొడుపును చూసి దర్గా వక్ఫ్‌బోర్డు ఇఒ మహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత గంధమహల్ నుండి సజ్జాద హఫీజ్ పాషా , ఇఒ మహ్మద్ హుసేన్‌లు , పెద్ద సంఖ్యలో భక్తులు కలసి ఊరేగింపుగా దర్గా వరకు నిషాన్ ముబారక్ జెండాను తీసుకువచ్చారు. అనంతరం దర్గా కార్యాలయం నుండి జెండాను భక్తిశ్రద్ధలతో పకీర్ల జరూబులు, నాతీయ గాయకులు , బాణాసంచా కాలుస్తూ దర్గా నుండి పురవీధుల గుండా నగారా ఖానా వద్దకు చేర్చి జెండా కట్టపై జెండాను ప్రతిష్టంపచేసి ఫాతిహాచదివారు. ఈకార్యక్రమంలో దర్గా సజ్జాద హఫీజ్‌పాషా పాల్గొనకుండా మధ్యలోనే వెళ్ళిపోయారు. దాంతో భక్తులు సజ్జాద మధ్యలోనే వెళ్ళిపోవడంపై ఆరా తీయగా అతనికి వ్యతిరేకంగా సొంత తమ్ముడే హైకోరుట్లఓ కేసు వేశారని తెలిసింది. దాంతో ఆయన అర్ధాంతరంగా వెళ్ళిపోయారని సమాచారం. కోర్టులో కేసు నమోదు చేసిన విషయాన్ని దర్గా ఇఒ హుసేన్ నిజమేనని ధృవీకరించారు. గురువారం సజ్జాద తమ్ముడు కి అనుకూలంగా తీర్పు వచ్చినట్లుగా ఇఒ హుసేన్ తెలిపారు. అనంతరం దర్గా ఇఒ మహ్మద్ హుసేన్ ఆధ్వర్యంలోనే మిగతా కార్యక్రమాలను యధావిధిగా నిర్వహించారు. జెండాను నగారా ఖానా సెంటర్‌లో ప్రతిష్టింపజేసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ప్రార్ధనల అనంతరం ప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు. జెండా ప్రతిష్టాపనతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలు జరిపించేందుకు పూజారుల మధ్య వివాదం తారస్థాయికి చేరింది. నిర్వహణాబాధ్యతలను వక్ఫ్‌బోర్డు ఎవరికి అప్పచెబుతోందో త్వరలో తేలనుంది.

## నలంద ఒలంపియాడ్ పాఠశాలలో టీచర్స్‌డే వేడుకలు



**కావలి,సెప్టెంబరు 5 ప్రభాత వార్త :** కావలి పట్టణ ంలోని గొల్లమూడి వారి వీధిలో వున్న నలంద ఒలంపి యాడ్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో గురువారం టీచర్స్‌డే వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. టీచర్లను సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రాసమణి అన్నదాత మణి ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఆయన జయంతిని పురస్కరించుకుని టీచర్స్‌డే వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల్ని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రముఖమైనదన్నారు. మానవ విలువలను, విద్యార్థుల నడతలలో చూపిస్తే మన దేశం ప్రగతి పథంలో పయనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నలంద ఒలంపియాడ్ ఇంగ్లీషు మీడియం పాఠశాల డైరెక్టర్ యం.డి.వసీమ్ మాట్లాడుతూ అజ్ఞానం అనే అంధకారాన్ని తీసివేసి జ్ఞానం అనే జ్యోతిని వెలిగించేది ఉపాధ్యాయులన్నారు. ఎంతటి ఘనుకలకైనా ప్రత్యక్ష దైవాలు గురువులేనన్నారు. అటువంటి గురువులు చదువు చెప్పడంలో బాధ్యత కలిగి నాణ్యమైన విద్యను బోధించాలన్నారు. బోధించే అంశాలు ముందు ఉపాధ్యాయులు ఆకళింపు చేసుకుని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. అప్పుడే విద్యా ఫలితాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నలంద ఒలంపియాడ్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

## నలంద హైస్కూలులో ఉపాధ్యాయుల దినోత్సవం



**కావలి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పుర స్కరించుకుని కావలి పట్టణ వెంగళరావునగర్‌లో వున్న నలంద ఇటెక్నో హైస్కూలులో ప్రిన్సిపాల్ ఫరిదా ఆధ్వర్యం లో ఉపాధ్యాయ దినోత్సవం గురువారం ఘనంగా జరిగింది. రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ వస్త్రదారణతో కవితలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నలంద విద్యాసంస్థల చైర్మన్ యం.డి.మజహార్ మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తికే ఆదర్శంగా నిలిచిన ఆచార్యులు, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తెలుగు వారు కావడం తెలుగు జాతికి గర్వకారణమన్నారు.అలాగే నాలుగు దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి విద్యార్థుల మధ్య గడిపారన్నారు. ఎదుట వారికి బోధించడం వల్ల తన విజ్ఞానం కూడా వృద్ది చెందుతుందని మనసా వాచ నమ్మి ఆచరించిన వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నలంద విద్యాసంస్థల డైరెక్టర్లు యం.డి.వసీమ్, యం.డి.ఫహీమ్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలిగిరి మండలంలో ఘనంగా గురు పూజోత్సవం




**కలిగిరి, శెప్టెంబర్05, ప్రభాతవార్త;** గురుపూజోత్సవం సందర్భంగా కలిగిరి మండలంలోని అన్ని పాఠశాలల్లో గురు యపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠవాల విద్యార్దులు తమకు విద్య నేర్పిన గురువులను తగు విదంగా సత్కరించారు. గురు పూజోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని పాఠశాలల్లో డాక్టర్ సర్వేపల్లి రాదాక్రిష్ణన్ చిత్ర పటానికి పూల మాలలువేసి గురు పూజోత్సవం జరుపుకున్నారు. కలిగిరిలోని ఎ.పి మోడల్ స్కూల్లో గురు పూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్స్‌పాల్ శ్రీనివాసులు ఆద్వర్యంలో జరిగిన గురు పూజోత్సవ వేడుకల్లో డాక్టర్ సర్వేపల్లి రాదాక్రిష్ణన్ చిత్ర పటానికి పూల మాలలు వేసితమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరంవిద్యార్దులకు, ఉపాధ్యాయులకు పలురకాల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్దుల తల్లిదండ్రులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం



**కావలి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో ఉపాధ్యా య దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం శంకరన్ సెమినార్ హాలులో కళాశాల మెరిట్ స్టూడె ంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్, కరస్పాండెంట్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి వుండాలన్నారు, డాక్టర్ సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చదువులో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. విపత్తులు సంభవించినప్పుడు విద్యార్థులు సామాజిక స్పృహతో వేగంగా స్పందించి సహాయం అందించాలన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరిపించడానికి ముందుకు వచ్చినందుకు అభినందనలు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రమణ్యంనాయుడు, స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రిలు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక సాధారణ కుటుంబంలో జన్మించి ప్రాథమిక ఉపాధ్యాయుని స్థాయి నుండి అధ్యాపకుడుగా, బెనారస్ విశ్వవిద్యాలయం కులపతిగా, దేశ రాష్ట్రపతిగా ఎదిగారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు కష్టపడి చదివి మంచి భవిష్యత్‌ను పొందాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని అధ్యాపక సిబ్బందిని సత్కరించారు.

## సంగలో చెత్త సంపద కేంద్రాని పరిశీలించిన డిపిఒ



**సంగం సెప్టెంబర్ 5ప్రభాతవార్త :** సంగంలో చెత్త సంపదాకేంద్రాన్ని డిపిఒ సుష్మితారెడ్డి పరిశీలించారు. చెత్త సంపదా కేంద్రం వద్ద పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు .అనం తరం ఆమె మాట్లాడులు జిల్లాలో నిరుపయోగంగా ఉన్న 516 చెత్త సంపద కేంద్రాలు వినియోగంలోకి తెచ్చి ఎరువులు తయారు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అక్టోబర్ 2నాటికి యుద్ద ప్రాతిపదికన చెత్త సంపదకేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. డిప్యూటి ఎసిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు విజయవాడ వరద బాధితుల సహాయ చర్యలకోసం జిల్లా నుండి 60 టీములు పంపించడం జరిగిందని ఆమె పేర్కున్నారు. వర్షాకాలం నేపద్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులుఏ వేగవంతం చేయాలని చెప్పారు. ఈకార్యక్రమంలో కార్యదర్శులు పాల్గోన్నారు.

## ఆర్యవైశ్య ఉపాధ్యాయుల్ని సత్కరించిన ఆర్యవైశ్య సంఘం



**కావలి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ నివాసంలో గురువారం రాత్రి ఆర్యవైశ్య ఉపాధ్యా యులను ఘనంగా సత్కరించారు. ఆర్యవైశ్య ఉపాధ్యాయుల్ని దుశ్సాలువలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. గురుపూజోత్సవం ప్రత్యేకతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నేతలు పాల్గొన్నారు.

## పోషకాహార మాసోత్సవ కార్యక్రమం



**వింజమూరు,సెప్టెంబర్5ప్రభాతవార్త:** పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గుండెమడకల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిడిపిఒ పద్మజాకుమారి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే ప్రతి గర్భిణీ స్త్రీకి పౌష్టికాహారాన్ని అందించి ఆరోగ్యంగా ఉండేలా చూడాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే ఐరన్ మాత్రలను గర్భిణీలకు అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో గర్భిణీలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించి పుట్టబోయే బిడ్డకు హిమోగ్లోబిన్‌స్థాయి తగ్గకుండా ఉండేలా పాలు, పండ్లు , గుడ్లు, చిక్కీలు ఇస్తున్నా మన్నారు. చిరుధాన్యాల ప్రయోజనాలను వివరించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ సుజాత, కార్యకర్తలు ప్రకృతి, శ్రీదేవి, రాధ , మహిళాపోలీస్ హేమ, తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

## అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని అందించేది గురువు



**వింజమూరు,సెప్టెంబర్5ప్రభాతవార్త:** అంధకారమనే అజ్ఞానాన్ని ఉపాధ్యాయుడు పారద్రోలి విజ్ఞానమనే వెలుగులను ప్రసాదిస్తాడని ఇన్‌ఫాంట్ జీసెస్ కరస్పాండెంట్ ఎస్.ఐజాక్ పేర్కొన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు బసవాచారి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ముఖ్యఅతిథిగా జోసఫ్ ఫౌండేషన్ చైర్మెన్ ఎస్.డేవిడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గొప్ప సంస్కృతికి నాంది అన్నారు. రాధాకృష్ణన్ విద్యావేత్త, తత్వవేత్త , రాజకీయవేత్త అనేక రంగాల్లో అద్భుతమైన ప్రతిభ పొందిన వాడన్నారు. అలాంటి వ్యక్తిని గౌరవించుకునేందుకు ఆయన జయంతిని ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఆయన చూపిన బాటలో నడిచి ఆయన ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్నారు. ఈకార్యక్రమంలో జోసఫ్ ఫౌండేషన్ సభ్యులు హెప్సిబా, లిడియా, శాలిని ,ఉపాధ్యాయులు మాధవరావ్ , బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుల్లూరు కళాశాలలో గురుపూజోత్సవ వేడుకలు



**కలువాయి సెప్టెంబర్ 5 ప్రభాత వార్త :** మండలంలోని కుల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు గురువారం సర్వే పల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్క రించుకొని గురుపూజోత్సవ కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. సర్వేపల్లి రాధాకృష్ణాన్ ఉపాధ్యయుడుగా ఉండి రాష్ట్రపతి స్దాయికి ఎదిగి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తీసుకొని వచ్చారని కళాశాల ప్రిన్సిఫల్ షేక్. మహబూభాషా అన్నారు.కళాశాల అధ్యాపక ,అద్యాపకేతర సిబ్బంది ఫ్రిన్సిఫల్‌ను ఈ సందర్బంగా ఫ్రిన్సిఫల్‌ను ఘనంగా సన్మానించారు. అదే విధంగా కళాశాల అద్యాపకులందరికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

## తోపుగుంటలో పౌష్టికాహార మాసోత్సవాలు



**కలువాయి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** పౌష్టిక మాసోత్సవాలలో భాగంగా మండలంలోని తోపుగుంట సెక్టార్ పరిధిలో సూపర్‌వైజర్ రాజేశ్వరమ్మ ఆద్వర్యంలో గురువారం పోషకాహారంలోని విలువలు గురించి గర్భవతులకు,బాలింతలకు తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆమె గర్భవతులకు బాలింతలకు రక్తిహీనత గురించి మరియు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు గల ఆహారం గురించి తెలియజేశారు. చిరుధాన్యాలతో తయారు చేసిన పదార్ధాలు ఉచితంగా ఇవ్వడం జరిగింది.అనంతరం ఆ పాఠశాలలోని ఉపాధ్యాయురాలని .అంగన్‌వాడీ టీచర్లను సత్కరించారు.

## సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులే



**కోవూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** : విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అటువంటి వారు పూజ్యనీయులని మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలంటే చదువే కీలకమని అటువంటి చదువుకు మూలమైన గురువులను ఎవ్వరూ జీవితంలో మర్చిపోరాదన్నారు. దైవం కంటే ముందు గురువుకే ప్రధాన స్థానం అని అటువంటి గురువులు పూజ్యనీయులని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. శాస్త్రవేత్తలుగా ఉన్నత పదవులు అలంకరిస్తున్న వారంతా గతంలో పాఠశాలల్లో చదివిన వారే అని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ప్రధానంగా మండలంలో డ్రాప్ అవుట్స్ అనేది లేకుండా ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ గురువుకు ఉన్న స్థానం ఎవ్వరికీ లేదని, అటువంటి గురువులను ప్రతి ఒక్కరూ మననం చేసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంల్టి, మండల విద్యాశాఖ అధికారి రహీమ్, ఎంఈవో-2 వై. చెంచు లక్ష్మమ్మ, ప్రధానోపాధ్యాయులు , రాధారాణిలు ప్రసంగించారు. ఈ సందర్భంగా మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 15 మందికి శాలువా , పూలమాల మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు పొందిన దేవిక



**కోవూరు,సెప్టెంబర్5 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ దేవిక గురువారం ప్రకటించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డును పొందారు. నెల్లూరులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె ఈ అవార్డును సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్‌ల చేతుల మీదుగా స్వీకరించారు. గత 7 సంవత్సరాలుగా ఈ పాఠశాలలో పీటీగా పనిచేస్తూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీస్తూ జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో కూడా పథకాలు సాధించేలా దృష్టి పెట్టారు. అటువంటి ఫిజికల్ డైరెక్టర్‌కు అవార్డు రావడం పట్ల జిల్లాలోని సహచర ఫిజికల్ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, సన్నిహితులు, మిత్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తిలలో ఉత్తమమైనది



**కోవూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తులలో సర్వోత్తమమైనదని, నేటి ఆధునిక విద్యార్థి లోకానికి ఉపాధ్యాయులు మార్గదర్శకం వహించారని డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాలలో గురువారం భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి డిజిటల్ సాంకేతిక యుగంలో ఉపాధ్యాయుని పాత్ర మరింత ప్రధానమైందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ డాక్టర్ ఎస్ రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికే మరింత వన్నె తెచ్చారని కొనియాడారు. ఈ సందర్భంగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు పూడి వెంకటప్రసాద్ మాట్లాడుతూ భారతదేశం ఆ నాటి నుంచే విశ్వ గురువుగా ప్రపంచ వ్యాప్తంగా కీర్తి ప్రతిష్టలు సాధించిందన్నారు. పురాణ పురుషుడు శ్రీకృష్ణుడికి సాందీప మహర్షి గురువుగా పూజలు అందుకున్నారన్నారు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటిన వివేకానంద స్వామి రామకృష్ణ పరమహంసను తన గురువుగా మార్గదర్శకం చేసుకున్నారన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ కన్వీనర్ డాక్టర్ కె. విజయ, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు పి. వెంకటప్రసాద్‌ను శాలువాతో సత్కరించి సన్మానం చేశారు.

## పోతిరెడ్డిపాలెంలో ఇసుక రీచ్ పరిశీలన



**కోవూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** : కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఇసుక రీచ్ ఏర్పాటుకు సంబంధించి భూగర్భ గనుల శాఖ, ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో రహదారి ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ మేరకు గురువారం ఆ రహదారి పనులను కోవూరు తహసీల్దార్ నిర్మలానంద బాబా పరిశీలన చేపట్టారు. స్థానిక షుగర్ ఫ్యాక్టరీ ఆవరణంలో ఇసుక డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసేలా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## పౌష్టికాహారం తప్పక తీసుకోవాలి



**నేతాజీనగం(కోవూరు,) సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసన్న తెలిపారు. కోవూరు మండలం నేతాజీనగర్ ప్రాంతంలో పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని సమపాళ్లలో తీసుకోవాలన్నారు. దీని వలన కాన్పు సుఖప్రసవం అయ్యే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీలు అందజేస్తున్న పౌష్టికాహారం కూడా క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కమల, నారాయణమ్మ, శ్రీలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అడుగుజాడల్లో నడిచేందుకు కృషి చేయాలి



**కావలి రూరల్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అడుగుజాడల్లో నడిచేందుకు కృషి చేయాలని కావలి అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి కె.సుధాకర్ తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురువారం కావలి వెంగళరావు నగర్‌లోని బిసి వెల్ఫేర్ కార్యాలయంలో అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి కె.సుధాకర్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నెల్లూరు జిల్లా సర్వేపల్లి వాస్తవ్యులని వారి తల్లిదండ్రులు సీతమ్మ, వీరాస్వామి అని తెలిపారు. వీరి కుటుంబం మద్రాస్ ప్రెసిడెన్సీ లోని తిరుత్తనికి వలస వెళ్లారన్నారు. ఆయన తిరుత్తని, తిరుపతిలో విద్యాభ్యాసం జరిగిందని తెలిపారు. ఆయన అత్యంత ప్రతిభావంతులు అని తెలిపారు. ఉపాధ్యాయులుగా వుంటూ అంచెలంచెలుగా ఎదిగి ఎన్నో పదవులు అధిరోహించారన్నారు. అఖండ విద్యా ప్రతిభతో అనేక దేశాలు అత్యున్నత పురస్కారాలతో గౌరవించడం జరిగిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పేరు గాంచిన యూనివర్శిటీల్లో ఉపకులపతిగా పనిచేసి అందరి ప్రశంసలు పొందారన్నారు. భారత మొదటి ఉపరాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా పనిచేశారన్నారు. ఆ మహోన్నత వ్యక్తి అనేక రచనలు చేయడం జరిగిందన్నారు. ఆయన పుట్టిన రోజు సెప్టెంబరు 5వ తేది ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా వుందన్నారు. అనంతరం బిసి బాలుర వసతి గృహం-1 నందు గ్రేడ్1గా పనిచేసి బిసి సహాయ సంక్షేమ అధికారిగా పదోన్నతిపై పొన్నూరుకు వెళ్లిన సాల్మన్ ప్రియను దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్ చైతన్య, నెల్లూరు డివిజన్‌లోని హెచ్‌డబ్ల్యువోలు, విశ్రాంత హెచ్‌డబ్ల్యువో ఎస్.కె.ఖాదర్‌బాషా, రవికుమార్, శ్రీకాంత్, చలపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నేతకు పితృవియోగం



**కోవూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** : కోవూరుకు చెందిన టీడీపీ సీనియర్ పార్టీ నాయకులు డాక్టర్ బాలరవి తండ్రి బాల రామయ్య గురువారం గుండెపోటుతో మృతిచెందారు. తెలుగుదేశం పార్టీలో చురుకైన నాయకుడిగా పనిచేస్తున్న బాల రవికి పితృవియోగం జరగడం పట్ల సహచర మిత్రులు, పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చిన్నారులకు శుభదిన్ భోజన్ తిథి భోజన్



**కోవూరు , సెప్టెంబర్ 4ప్రభాతవార్త :** కోవూరులోని లక్ష్మినగర్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన శుభదిన్ భోజన్ తిథి భోజన్ కార్యక్రమంలో భాగంగా కోవూరు మండల విద్యాశాఖ అధికారిణి చెంచులక్ష్మమ్మ, తమ కుమారుడు తరుణ్ రేవంత్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం పాఠశాలలోని విద్యార్థులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహేంద్ర మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమానికి ఎంఈవో-2 శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ శుభదిన్ భోజన్ తిథి భోజన్ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వస్తీరాణి, సీతా హనీషా, డీఈవో రాజ్యలక్ష్మి, సీఆర్ఎంటీ శ్రీనివాసులు, ఉషారాణి, ఆఫీస్ అసిస్టెంట్ వినోద్‌కుమార్, తదితరులు ఉన్నారు.

## రక్తహీనతను దూరం చేసేందుకు పౌష్టికాహారం అవసరం



**నెల్లూరు, సెప్టంబరు5ప్రభాతవార్త** గర్భవతులలో రక్తహీనతను దూరం చేసేందుకు మంచి పౌష్టికాహారం అవసరమని సూపర్‌వైజర్ ఎన్.సుజాత తెలి పారు.పౌష్టికాహార మాసోత్సవాలలో బాగంగా గురువారం నెలూల్రు లోని ఏకె నగర్ అంగన్‌వాడీ కేంద్రంలోపౌష్టికాహార మాసోత్స వాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె గర్భవతులకు,బాలింతలకు రక్తహీనతను ఎలానివారించవచ్చో వివరించారు. రక్తహీనత వల్ల ఏర్పడే సమస్యలను వివరించారు. 27 ,28వ డివిజన్ సచివాలయాల మహిళా పోలీసులు, ఏఎన్‌యంలు,అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆయాలు,ఆశాలు వున్నారు.

## అక్టోబరు 19నుండి ఆకాష్ బైజూస్ ఆంతే-2024 స్కాలరిషిప్ పరీక్ష




**నెల్లూరు,సెప్టెంబరు5 ప్రభాత వార్త- విద్య** దేశవ్యాప్తంగా పేద విద్యార్ధులకు నీట్,జెయియి కోచింగ్ ఇచ్చేందుకు తమ సంస్థ ఆధ్వర్యంలో ఎంతో ప్రతి ష్టాత్మకంగా నిర్వహించే ఆకాష్‌బైజూస్ ఆంతే-2024 స్కాలర్‌షిప్ పరీక్షలను అక్టోబరు 19నుండి 27వ తేదీ వరకు ఆన్‌లైన్,ఆఫ్ లైన్ పద్దత్తుల్లో నిర్వహించనున్నామని సంస్థ అసిసె ్టంట్ డైరెక్టర్ అకడమిక్స్ కెఎస్ఆర్ఎస్ సుబ్రమణ్యం, ఏరియా ఆపరేషన్స్ హెడ్ వి.అర్జున్ లు తెలిపారు. గురువారం నగరంలోని స్దానిక దర్గామిట్టలోని ఆకాష్ కోచింగ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు టెస్ ప్రిపరేషన్స్‌లో అగ్రగామిగా ఉన్న తమ సంస్ద విద్యార్ధుల ఆకాంక్షలు, సామరా ్ధ్యల మద్య ఉన ్న అంత రాలను తగ్గించేందకు చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. తమ సంస్ద ఆద్వర్యంలో నిర్వహించే ఆంతే -2024 పరీక్ష ద్వారా బావితరాల్లో ఉత్తమవైద్యులు, ఇంజనీర్స్, శాస్త్ర సాంకేతిక గణిత నిపుణులను తయారు చేయనున్నామన్నారు. అక్టోబరు 17నుండి 27వ తేదీ వరకు జరిగే దేశం మెత్తంలోని 315కుపైగా ఆకాష్ కేంద్రాల్లో నిర్వహించటం జరుగుతుందన్నారు. ఆఫ్‌లైన్ పరీక్షలను అక్టోబరు 20నుండి 27 వరకు , ఆన్ లైన్ పరీక్షలను అక్టో ్బరు 19నుండి 27వరకు విండో పద్దతిలో నిర్వహిస్తామన్నారు. ఈ పరీక్షలను హాజరు కావాలనుకునే విద్యార్దులు రూ.200 ఫీజు చెల్లించి ఆఫ్‌లైన్ పరీక్షకు ఏడు రోజులు ముందుగానూ , ఆన్‌లైన్ పరీక్షకు మూడు రోజుల ముందుగానూ వారి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పరీక్షల్లో ఉత్తంగా నిలిచిన విద్యార్దులకు నూరుశాతం స్కాలర్‌షిప్ అందుకోవటంతో పాటూ ఐదుమంది అత్యుత్తమ విద్యార్దుల కోసం యూఎస్ఏ లోని ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్‌కు 5 రోజుల పర్యటనను పూర్తి ఉచితంగా అందించటం జరుగుతుందన్నారు.అనంతరం ఆంతే-2024 వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఆకాష్ నెల్లూరు బ్రాంచ్ మేనేజర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టి కేర్‌ను పరిచయం చేసిన టోయోటా కిర్లోస్కర్ మెటార్

**నెల్లూరు,సెప్టెంబరు5 ప్రభాతవార్త-విద్య** వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించటంతోపాటూ వారి ఊహలకు తగిన విదంగా నాణ్యమైన కార్యకలాపాలను అందించేందుకు తమ సంస్ద టి కేర్ సేవలను పరిచటం చేయటం జరిగిందని టొయోటా కిర్లో ్స్కర్ మోటార్స్ సేల్స్,సర్వీస్ యూజ్డ్ కార్ ్స బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ పేర్కొన్నారు. గురువారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు తాము వాహనాలు విక్రయించే ముందు, విక్రయించిన తరువాత, ప్రతి టచ్ పాయింట్ లో వినియోగదారుల అనుహవాన్ని మెరుగుపరిచేందుకు కృషిచేస్తున్నా మన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలను అందించటంతోపాటూ వారితో తమకు శాశ్వతమైన అనుభందాన్ని ఏర్పాటుచేసేందుకు అన్నీ చర్యలు తీసుకోవటం జరిగుతుందన్నారు. తాము నూతనంగా పరిచయం చేసిన టి కేర్ కార్యక్రమం టి డెలివర్, టి గ్లాస్, టి అసిస్ట్, టి సాధ్, టి సెక్యూర్, టి చాయిస్ వంటి మెరుగైన సౌకర్యాలను వినియోగదారులకు అందించటం జరుగుతుందన్నారు. దీంతో ఒకే బ్రాండ్ కింద విభిన్నమైన సమస్యలను పరిష్కరించేందుకు వీలు కలుగుతుందన్నారు. గ్రామీణ, పట్టన ప్రాంతాల్లోని తమ విలువైన కస్టమర్ల అవసరాలు తీర్చేందుక ఇది ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. టీ కేఎం ప్రస్తుతం 685 కస్టమర్ టచ్ పాయింట్స్‌తో పాటూ 360 టి స్పార్ ్ట అవుట్‌లెట్‌లను కలిగిఉందన్నారు. దేశం మెత్తం మీద 1045 టచ్ పాయింట్స్ కలిగి ఉన్నసంస్దగా టయోటా చరిత్ర తిరగరాస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్ద ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల ఆకలి తీర్చిన సంయుక్త సేవా సంస్థను ప్రశంసించిన కావలి ఎమ్మెల్యే



**కావలి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** విజయవాడ 17వ డివిజన్ తారకరామ నగర్‌లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కావలి సంయుక్త సేవా సంస్థ సభ్యులు, దాతలు గురువారం వరద బాధితులకు ఆకలి తీర్చారు. వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో 800 మందికి భోజనం, వెయ్యి అరటిపండ్లు, 553 పాలప్యాకెట్లు, 30 వాటర్ క్యాన్లు, 300 వాటర్ బాటిల్స్, పది బెడ్‌షీట్లు,48 టవల్స్, 57 రస్కుల ప్యాకెట్లు, 1444 బిస్కెట్ ప్యాకెట్లు,8 వాటర్ ప్యాకెట్ బస్తాలు వితరణ చేశారు. ఎమ్మెల్యే దగుమాటితో పాటు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. సంయుక్త సేవా సంస్థను స్థాపించిన సురేంద్ర నిరుపేద అయినప్పటికీ సేవా కార్యక్రమాలలో దాతల సహకారంతో నిరంతరం పేదలకు ఆకలి తీర్చడం గొప్ప విషయమని కితాబు ఇచ్చారు. సంయుక్త సేవా సంస్థ సేవలు ఎంతైనా అభినందనీయమన్నారు. ఇంకో రెండు, మూడు రోజులలో 17వ డివిజన్‌లో పరిస్థితి అదుపులోకి వస్తుందన్నారు. వరద బాధితులకు సహాయం అందజేసిన దాతలందరిని ఎమ్మెల్యే పేరుపేరున అభినందించారు. సంయుక్త సేవా సంస్థ అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ విజయవాడలో వరద మూలంగా ఎంతోమంది పడుతున్న ఇబ్బందులు చూసి చాలా బాధ అనిపించిందన్నారు. ఒక్క పూటైనా తమ సంస్థ ద్వారా వరద బాధితులకు అండగా వుండాలన్న సంకల్పంతో దాతల సహకారంతో నేడు ఆహారం అందించడం జరిగిందన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి గత కొన్ని రోజులుగా వరద బాధితుల వద్దే వుంటూ వారికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను చేస్తూ వుండటం గొప్ప విశేషమన్నారు. అవకాశం వుంటే రేపు కూడా తమ సంస్థ ద్వారా వరద బాధితుల ఆకలి తీరుస్తామన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు , సెప్టెంబర్ 4ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వా మి దేవస్థానంలో నవరాత్రి మహోత్స వాలు అంగనరంగ వైభవంగా సాగు తున్నాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. గురువారం ప్రాత:కాలమునే స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం రాఘువాచార్యులు, శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో రుద్రాభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా, కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను వైభవంగా చేపట్టారు. బుధవారం ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దివంగత దవనం కొండయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణకర్త దండి సురేష్, తదితరులు ఉన్నారు.

## మంచి ఆహారంతో మంచి ఆరోగ్యం



**సిద్దవరం(రాపూరు),సెప్టంబరు5ప్రభాతవార్త** మంచి ఆహారం తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం లభిస్తుందని రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సునంధ తెలిపారు. పోష్టికాహార మసోత్సవాలలో బాగంగా సిద్దవరం 2 లోని బిసి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారంగర్భవతులకు,బాలింతకు పోష్టికాహార విశిష్టతను ఆమె తెలియచెప్పారు. అంగన్ వాడీ కేంద్రాలలో పంపిణీ చేసేపోష్టికాహరాన్ని ప్రతి ఒక్కరు తీసుకోని సంపూర్ణ ఆరోగ్యం పోందాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాపూరు సెక్టార్‌సూపర్‌వైజర్ ధనమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు రామకోటి వరలక్ష్మి,శిరీషా,ప్రమీలా,రాణీ సుశీల, అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోనిగర్భవతులు,బాలింతలు పాల్గోన్నారు. ఈ సందర్బంగా అంగన్‌వాడీ కేంద్రంలో పంపిణీ చేసే పోష్టికాహారాన్ని ప్రదర్శించారు.

## బురదనీటిలో సైతం భాదితులకు సేవలు అందిస్తున్న ఎమ్మేల్యే



**రాపూరు,సెప్టంబరు5ప్రభాతవార్త** గత వారంలో కురిసిన వర్షాలకు నీటమునిగిన విజయవాడలో రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఆదేశాల మేరకు భాదితులకు అండగా నిలిచేందుకు వెంకటగిరి ఎమ్మేల్యే కురుగోండ్ల రామకృష్ణ రెండవ రోజైనగురువారం బురదనీటిలో సైతం పలు కాలనీలలో పర్యటించి భాదితులను పరమార్శించి వారికి అవసరమైనసహాయక చర్యలను అధికారులతో చర్చించి పరిష్కారిస్తూ వున్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గతంలోఎన్నడూ లేని విధంగా వరదలతో విజయవాడ నగరం ముంపుకు గురైందన్నారు. అయితే అనుబవజ్ఞుడైన సియంచంద్రబాబు నాయుడు వరద ముంపుకు గురైన ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండాఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ముంపుకు గురైన ప్రతి ఒక్కరిని ఈ కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన ఈ సందర్బంగా తెలియ చెప్పారు. ఈయన వెంట వెంకటగిరి నియోజకవర్గానికి చెందిన నాయకులు మాజీ ఏయంసీ చైర్మన్ పులికల్లు రాజేశ్వర రావు, రంగినేని రాజా తదితరులున్నారు.

## మంచి పౌష్టికాహారం ద్వారా రక్తహీనత దూరం



**గరిమనపెంట(రాపూరు),సెప్టంబరు5ప్రభాతవార్త** మంచి పోష్టికాహారం ఆహారంగా తీసుకోవడం ద్వారా గర్భవతులలో వచ్చే రక్తహీనతను దూరం చేయవచ్చని గోనుపల్లి సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి తెలిపారు. పోష్టికాహార మాసోత్సవాలలో బాగంగాగురువారం తెగచర్ల పంచాయితీ పరిధిలోని గరిమనపెంట 1,మరియు ఎస్‌టీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రలలో పోష్టికాహర మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పెరటి చెట్లను సాగు చేసుకోనిఆహార పధార్ధాల ను,కూరగాయలను పండించుకోవడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు,పలువురు గర్భవతులు,బాలింతలు వున్నారు.

## కరుణామయిలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**రాపూరు,సెప్టంబరు5ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీ కరుణామయి విద్యాలయంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవవేడుకలను నిర్వహించారు. ఇందులో బాగంగా మాజీ రాష్టపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాలప్రధానోపాధ్యాయుడు పి.శంకరయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయు నిగా, భారతరాష్టపతిగా రాధకృష్ణన్ అందించిన సేవలను తెలియ చెప్పారు. ఉపాధ్యాయులు,విద్యార్ధినీ, విద్యార్ధులు పాల్గోన్నారు.

## శానాయపాలెంలో పౌష్టికాహార మాసోత్సవాలు



**శానాయపాలెం(రాపూరు),సెప్టంబరు5ప్రభాతవార్త** మండలంలోని శానాయపాలెం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోష్టికాహార మసోత్సవాలు రాపూరుఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సునంధ ఆధ్యక్షతన నిర్వహించారు. వేపినాపి సెక్టార్ సూపర్‌వైజర్ సౌజన్య అంగన్ వాడీ కేంద్రం పరిధిలోని గర్భవతులకు,బాలింతలకు,చిన్నారుల తల్లితండ్రులకు పోష్టికాహార అవస్యకతను సూపర్‌వైజర్ సౌజన్యవివరించారు. ప్రతి ఒక్కరు మంచి ఆహారం తీసుకోని ఆరోగ్యంగా వుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేపినాపిపిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ ప్రమీలా రాజకుమారి,సిహెచ్ఓ నజీమున్నీసా, ఆరోగ్య కార్యకర్త శాంతి, అంగన్‌వాడీ కార్యకర్తలు శకుంతల ,సుప్రజ,రేణుక,మంజుల, పలువురు గర్భవతులు,బాలింతలు వున్నారు.

## గోనుపల్లి జడ్‌పిహెచ్‌లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం



**గోనుపల్లి(రాపూరు),సెప్టంబరు5ప్రభాతవార్త** మండలంలోని గోనుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలనుఘనంగా నిర్వ హించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేంద్ర కుమార్ ఆధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలోడాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణన్ చిత్రపతానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయునిగారాష్టపతిగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చేసిన సేవలనువారు కోనియాడారు. విద్యార్ధులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్య క్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల ఎస్‌యంసీ చైర్మన్ కండే లక్ష్మీ,ఉపా ధ్యా యులు భాగ్య లక్ష్మీ, కె.శేషగిరి రావు, కె. వెంకటేశ్వర్లు, పి.అనీల్ కుమార్,గౌస్ మోహిద్దీన్, విద్యార్ధులు,వారి తల్లితండ్రులు పాల్గోన్నారు.

## హైస్కూల్లో గురుపూజోత్సవం



**మనుబోలు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** మనుబోలు హైస్కూల్‌లో గురువారం గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రజాపరిషత్ బాలుర హైస్కూల్లో హెచ్ఎం కే.డేవిడ్‌ను గూడూరు మారుతి షోరూమ్ యాజమాన్యం సత్కరిం చింది. స్థానిక స్టేట్‌ఆఫ్ ఇండియా మే నేజర్ తెలుగు ఉపాధ్యాయులు సీహె చ్ మల్లిఖార్జునరావును సన్మానించారు. పాఠశాల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా సైన్సు ఉపాధ్యా యుడు ఎం.రాదయ్య, గణిత ఉపాధ్యాయుడు కే.మురళీధర్, తెలుగు ఉపాధ్యాయిని ఏ.అన్నపూర్ణలను గురుపూజోత్సవం సన్మానించారు.

## సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర చాలా సున్నితంగ మారింది



**జలదంకి,సెప్టంబర్5,ప్రభాతవార్త:** మారిన పరిస్థితులలో సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర చాలా సున్నితమైనదిగ మారిందని ఎంఇఒ శ్రీధర్‌అభిప్రాయ పడ్డాడు.గరుపూ జోత్సవాన్ని పురష్కరించుకొని స్థానిక విద్యవనరుల కేంద్ర ఆవరణలో గురువారం టీచర్స్‌డేను ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన విద్యాశాఖాదికారి మాట్లాడుతు కంపమీదవేసిన అరటాకు వలే గురువుల పరిస్థితి తయారైందని అందుకు పిల్లల తల్లిదండ్రుల్లోనైతేనేమి పైఅదికారులు అందరుకూడా మనల్ని ఒకరకంగ చూస్తున్నారని అన్నారు.అయినప్పటికి ఇబ్బందులనుఅదికమిస్తు ఆచార్యులందరు వృత్తి పరంగ మొక్కవోని దీక్షతో పిల్లల భవితే ధ్యేయంగ పనిచేస్తున్నారని కితాబిచ్చాడు.ఇదివరకటి కాలానికి ఇప్పటి కాలానికి చాలా తేడా కనిపిస్తుందని అయితే మానసికంగ మనమూమారాము,పిల్లలు మారారు.వారి తల్లిదండ్రుల్లో కూడా మార్పు కనపడుతుందని ఇవి తన అనుభవంలో గమనించిన విషయాలన్నారు.దాదాపు టీచర్స్ అందరిలో కాలానుగుణ మార్పు వచ్చిందని కొనియాడారు.కాబట్టేవృత్తిలో ద్విగిణీకృతమై సమాజంలో నైతిక విలువలు పెంపొందించే క్రతువులో చెట్టు ఎండలో ఎండి చల్లటి,ప్రాణవాయువును మనుషులకు ఇస్తున్నట్లే గురువు తన ప్రయాణాన్ని కొనసా గిస్తున్నాడని చెప్పారు,కావునే నేడు ప్రపంచంలోనే భారతదేశం ఒక విశిష్ట స్థానంలో వుందన్నారు.దీంట్లో ఉపాధ్యాయుని పాత్ర ఎంతో శ్లాఘనీయమైనదన్నారు.అందుకే ప్రపంచంమొత్తంకూడా సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారిని గూర్చి ఉచ్చరిస్తుంటారన్నారు.ఆమహనీయుని జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగ జరుపుకోవడం మనకు ఎంతో గర్వకారణమని కీర్తించారు. ముఖ్యఅతిదిగవిచ్చేసిన ఎంపిపి గోచి పాతల వెంకట రమణయ్య మాట్లాడుతు నేడు జలదంకి మండలంలో ఉపాధ్యాయులు మంచి మార్గంలో పయనిస్తున్నార నికితాబిచ్చాడు.అందుకు ఎంఇఒలు శ్రీధర్,నాగేశ్వరరావులు మార్గదర్శకాలేనని స్పష్టంచేశారు.పలువురు ఉపా ధ్యాయులు మాట్లాడుతు తమ వృత్తిలో ఎదురవుతున్న సవాళ్ళను గూర్చి ఏకరువుపెట్టారు.అనంతరం త్వర లో పదవీవిరమణ చేయబోతున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను అలాగే ఎంపిపి వెంకటరమణ్యను,ఎంఇఒ శ్రీధర్‌లను ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు ఇన్‌చార్జ్ ఎంపిడిఒ చంద్రశేఖరి పాల్గోన్నారు,

## ఘనంగా గురుపూజోత్సవం వేడుకలు



**సైదాపురం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సైదాపురంలోని ఓ కళ్యాణ మండపం నందు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం ఘనంగా గురుపూజోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్, ఎస్సై ఎన్.కాంతికుమార్, డీటీ అనురాధ పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఎస్కే బషీర్ ఉనీషా,పి.కృష్ణకిషోర్,ఎన్.వేణుగోపాలరావు, వి.స్రవంతి, టి.వెంకట రమణయ్యలకు వారు సన్మానం నిర్వహించి ప్రభుత్వం అందించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రధానం చేశారు.ఎం ఈఓ-1 దయాకరరావు, ఎంఈఓ-2 సుప్రియ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్‌లో ఉపాధ్యాయ దినోత్సవం




**నెల్లూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని మద్రాసు బస్టాండ్ సమీపంలో ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నెల్లూరు జిల్లా శాఖలోని ఐఆర్‌సీఎస్ ఎమ్మెస్సార్ స్పాస్టిక్స్ సెంటర్‌లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఆ సొసైటీ ఛైర్మన్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు స్పాస్టిక్స్ సెంటర్‌లోని ఉపాధ్యాయులను, పిల్లలు వారి తల్లి దండ్రులను సన్మానించి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్సార్ స్పాస్టిక్స్ సెంటర్ కన్వీనర్ ఎంవీ సుబ్బారెడ్డి, మేనేజింగ్ కమిటీ సభ్యులు గురు పూజోత్సవ ప్రాశస్త్యతను వివరించి ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పిల్లలకు చేసే సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ కమిటీ సభ్యులు అడ్వైజర్ దాసరి రాజేంద్ర ప్రసాద్, ప్రిన్సిపల్ గురునాథ రావును సన్మానించి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి చేసిన సేవలను, ఉపాధ్యాయుడుగా, రాష్ట్రపతిగా వారి కృషి ఎనలేనిదని తెలియజేశారు. అనంతరం ఈ నెల8న ఫిజియోథెరఫీ డే ను పురస్కరించుకుని ముందస్తుగా ఫిజియోథెరపి డాక్టర్స్ వాసు, నవీన్, నవీద్ అక్తర్‌లు బ్లడ్ సెంటర్ నందు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్సార్ స్పాస్టిక్స్ సెంటర్ కోకన్వీనర్ ఎన్.బలరామయ్య నాయుడు, సెక్రటరీ పి.మస్తానయ్య, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.
















## సిదార్ద జూనియర్ కాలేజిలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి



**బుచ్చి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**" గురుబ్రహ్మ,గురు విష్ణు, గురుదేవో మహేశ్వరహ గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురువేనమః " అంటు బుచ్చిరెడ్డిపాళెం సిద్దార్దా జూనియర్ కళాశాల బాలికలు గురువారం కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనను ఒక్క సారి మననం చేసుకున్నారు. కళాశాల బాలికలందరు గురువులైన సాగర్, రామకృష్ణలను శాలువాలు కప్పి సన్మానించారు.అనంతరం కేకు కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య సంబరాలు నిర్వహించారు. గురువుల వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## నవజీవన వికాసమే ఉపాధ్యాయుల లక్ష్యం



**బుచ్చి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** నవజీవన వికాసమే ఉపాధ్యాయుల లక్ష్యం కావాలని,తదనుగుణంగా భోదన చేస్తు ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం అభినందనీయమని బుచ్చిరెడ్డిపాళెం సిఐ. పి.శ్రీనివాసులు అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం మండల విద్యాశాఖ కార్యాలయంలో గురువారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా భారతదేశ మొట్టమొదటి ఉపరాష్ట్రపతి రెండో వ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణనన్ 137 వ జయంతి సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మాట్లాడుతు విద్యార్దులలో విజ్ఞానం,వికాసం,వివేకం,విచక్షణ, విలువలు పెంపొందించే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు.ఈ సందర్బంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పబ్బు మురళీ,మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన తలపల రాజ్యలక్ష్మీ, టి.భారతి, కెవిబిఎల్ సరస్వతీ, ఎం మస్తానయ్య, ఎం,పద్మ, ఎస్కె ఆసియా బేగంలను ఘనంగా సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. రామచంద్రాపురం ప్రాధమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు గండికోట సుధీర్‌కుమార్‌కి గోదావరి రచయితల సంఘం అభినవ ఉపాధ్యాయ మిత్రపురస్కారం అందుకున్నందుకు ఎంఇఒ దిలీప్‌కుమార్, ఎంఇఒ 2 పి.వి రత్నం ఉపాధ్యాయ సంఘం నేతలు అభినందించారు.

## రెయిన్‌బో స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం




**బుచ్చి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని రెయిన్‌బో స్కూల్‌లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమం పాఠశాల డైరక్టర్ చిట్టిబాబు నేతృత్వంలో నిర్వహించారు. ముందు ఉపాధ్యాయులందరు చిట్టిబాబు దంపతుల్ని సన్మానించారు.అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ చిట్టిబాబు, రిటైర్డ్ అగ్రికల్చర్ మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్ స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ కుమార్‌రెడ్డి వారిని శాలువాలతో సత్కరించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు " గురుబ్రహ్మ,గురు విష్ణు,గురుదేవో మహేశ్వరహ గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురువేనమః " అన్న పదాలయొక్క అర్ధం ఎవ్వరు మరచిపోకూడదని అన్నారు. నేటి యువతకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఆదర్శనీయమని అన్నా రు .ఆయన విద్యారంగానికిచేసిన సేవలు అద్భుతమని కొనియాడారు. మొదట ఉప రాష్ట్రపతిగా రెండో వసారి రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను దేశానికి ఎనలేని సేవలు చేశారని వారు కొనియాడారు .సాక్షాత్తు భగవంతుడు భూమిపైన ఉద్భవించినా ఆయనకు కూడా గురువు అవసరమని వారు వివరించారు. విద్యార్దులకుఉపాధ్యాయులు ఆశీ ర్వాదం అందించారు. ఉపాధ్యాయులు, విద్యార్దుల తల్లిదండ్రులు,విద్యార్దులు పాల్గొన్నారు.

## విజయవాడ వరద భాదితులకు ఆహార పదార్ధాల పంపిణీ

**నెల్లూరు,సెప్టెంబరు5 ప్రభాతవార్త-విద్య** జనసేన పార్టీ నాయకులు , ప్రముఖ నృత్య దర్శకులు జానీమాస్టర్, ఆయన సతీమణి ఆయేషా, జనసేన పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి గునుకుల కిషోర్‌లు గురువారం విజయవాడలో వరద బాధితప్రాంతాల్లో పర్యటించి స్దానికులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. నడుములోతు నీళ్లలో ఇంటి ఇంటికి తిరిగిన జానీ మాస్టర్ దంప తులను బాధితులకు ఆహార పదార్దాలు, నిత్యా వసర సరుకులులను పంపిణీ చేవారు. ఈ సంద ర్భంగా జానీ మాస్టర్ మాట్లాడుతు భారీ వరదతలో విజయవాడ అల్లకల్లోలం అవ్వటం విచా రకమన్నారు. తమ ఆపార్టీకి చెందిన ప్రతీ కార్య కర్త ఇక్కడ బాధితులకు సేవలు అందించేందుకు ముందుకు వస్తున్నారన్నారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా డిప్యూటీసిఎం పవన్‌కల్యాణ్‌ఆ ద్వర్యంలో ఉద్యో గులు ఒక్కరోజు జీతాన్ని బాధితులకు అందించేందుకు ముందుకు రావటం ఆ నగదు సుమారు రూ.16కోట్లకు పైగా ఉండటం గర్వకారణమన్నారు. గత మూడు రోజులుగా జన సనైనికులు ప్రతి ప్రాంతాన్ని సంద్శించి వారికి మంచినీరు. ఆహారం అందిం చటం జరిగిందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విజయవాడ కకావికలం కావటం తనను ఎంతగానో కలచి వేసిం దని, దీనిని సాదారణ స్దితికి తీసుకువచ్చేందుకు అవసరమైన అన్నీ చర్యల్లో తాను కూడా బాగస్వామిని అవుతానని స్పష్టం చేశారు. గునుకుల కిషోర్ మాట్లాడుతు జిల్లా జనసేన పార్టీ తరపున జాతీయ మీడయా ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్ సూచనల మేరకు బాధితులకు అవసరమైన్న నిత్యావసరాలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామ న్నారు. నాయకులు సందీప్, శివపార్వతి, రావి సౌజన్య,కెంబురు కృష్ణ, హరీష్, హసీనా, నాగర్నతం పాల్గొన్నారు.



## ఘనంగా జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**కావలి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** కావలి పట్టణ రాజావీధిలో గల ఓవెల్ మినర్వా పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.శివయ్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఓవెల్ విద్యాసంస్థల అధినేత వేణు, సిఇవో పంకులలు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు. ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. జీవన వికసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు, సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు ఉపాధ్యాయులు అని కొనియాడారు. ఎజియం జయదేవ్, శ్రీనివాసులు, జియం మహదేవ్, హైస్కూల్ ఇన్‌చార్జ్ సుకుమార్, ప్రైమరీ ఇన్‌చార్జ్ సుమలత, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా గురుపూజోత్సవం

**బుచ్చి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని నారాయణ పురం పాఠశాలలో డాక్టర్ చీదరాల చెన్నయ్య అధ్యక్షతన గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్దులు ప్రదర్శించిన టీచర్స్‌డే నాటిక సభికులను అలరించింది. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్బంగా పేరెంట్స్ కమిటి , గ్రామస్తులు టీచర్ తుమ్మల కల్పన చీదరాల చెన్నయ్యలను ఘనంగా సత్కరించారు. పేరెంట్స్ కమీటి ఛైర్మన్ మోర్ల గోవర్దన్ మాట్లాడుతు సమాజానికి దిశా నిర్దేశం చేస్తు వెలుగులను పంచే దివిటిలే ఉపాధ్యాయులని అన్నారు. ఉపాధ్యాయులు కల్పన మాట్లాడుతు రోజురోజుకి సమాజాభివృద్ధిలో టీచర్స్ పాత్ర పెరుగుతుందని అందుకు తగిన విధంగా జవాబుదారీగా ఉంటున్నామని అన్నారు. డాక్టర్ చీదరాల చెన్నయ్య మాట్లాడుతు పాఠశాల అభివృద్ది చెందాలంటే పేరెంట్స్ కమిటి కీలక పాత్ర వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త రాజేశ్వరీ, రాజమ్మ,స్వీపర్ నాగమణి, గ్రామ యువత తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** నగరంలోని మాగుంట లేఔట్ మినీ బైపాస్ రోడ్డులో బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. స్ధానిక నేతాజీ నగర్‌కు చెందిన బోయపాటి సతీష్ (36) సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తూ ఇంటి వద్ద నుండి విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించి అనిల్ గార్డెన్ సమీపంలో ఉన్న స్నేహితులతో చర్చించేందుకు సతీష్ వచ్చాడు. అనంతరం తిరిగి ఇంటికి బయలుదేరి వెళ్తుండగా మినీ బైపాస్ రోడ్డులోని ముగ్గా షోరూమ్ సమీపంలో బైకు అదుపుతప్పి డివైడర్ను ఢీకొనడంతో తీవ్ర గాయాలు పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం విషయం తెలుసుకున్న నెల్లూరు దక్షిణ ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్ధలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.



## కానిస్టేబుల్ పై క్రమశిక్షణ చర్యలు

**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** కలవాయి పోలీస్ స్టేషన్‌లో మద్యం మత్తులో స్టేషన్ రైటర్ పైన దౌర్జన్యం చేయడంతో పాటు స్టేషన్ హౌస్ ఆఫీసర్ పై కూడా దుర్భాషలాడిన హెడ్ కానిస్టేబుల్ జేమ్స్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పి కృష్ణకాంత్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడుగా హనుమంతరావు



**వలేటివారిపాలెం సెప్టెంబరు 5, ప్రభాతవార్త** మండలంలోని అయ్యవారిపల్లె ప్రాథమికోన్నతపాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్న ఎం హనుమంతరావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికైనారు.2023-24 ఏడాదికి గానూ జిల్లా మొత్తం మీద 60మందినిఎంపిక చేయగా వీవీపాలెం నుంచి హనుమంతరావుకే చోటు దక్కింది. దీంతో ఈయనను నెల్లూరు కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఐఏఎస్, నెల్లూరుజెడ్పీ ఛైర్మన్ ఆనం అరుణమ్మ, సర్వేపల్లి ఎమ్మెల్యే చంద్రమోహన్‌రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ఈయనను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ప్రశంసాపత్రం అందచేశారు.రైతు కుటుంబంలో జన్మించిన ఈయన నిరక్షరాస్యత రైతు కుటుంబంలో జన్మించారు. పట్టుదలతో విద్యాభ్యాసం పూర్తి చేశారు. 1996డీస్సీలో ఉపాధ్యాయుడుగా ఉద్యోగం సంపాయించారు. కుటుంబాన్ని చక్కదిద్దుకున్నారు. ఇద్దరు కుమారులను ప్రయో జకులను చేశారు.విధినిర్వహణలో తన వాక్చాతుర్యం, కృషిపట్టుదల, చిత్తశుద్ది అంకితభావం ప్రదర్శించి ఉత్తమ టీచరు అవార్డుకి ఎంపికైనారు. గత 27ఏళ్లగా మండలంలో పనిచేస్తూ ఎంతో మంది విద్యార్దలను ప్రయోజకులను చేశారు. ప్రభుత్వం సూచించే అనేక వినూత్న కార్యక్రమాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.కరోనా సమయంలో వికలాజీవులకు ఆసరాగా నిలిచారు.ఈయన సేవాకార్యక్రమాలకు అనేక బహుమతులు పొందారు.దీంతో ఎంఈవోలు మల్లికార్జున, రవకుమార్‌లు, సహచర ఉపాధ్యాయులు ప్రసాద్,శివకుమారి, రజని,పద్మప్రియలు,తెదేపా మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం,అడ్వకేట్స్ శ్రీధర్‌నాయుడు, ప్రగడ శ్రీనివాసులు, కె.ఆంజనేయులు,జర్నలిస్టు రమణయ్య,యూటీఎఫ్ నేత మాధవరావు, తదితరులు ఈయనను అభినందించారు.

## అగ్నిప్రమాద బాధితుడికి రెడ్‌క్రాస్ రిలీఫ్ కిట్లు పంపిణీ

**కావలి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** కావలి పట్టణ ప్రగతినగర్‌కు చెందిన మొగిలిగుండ్ల అంకయ్య పూరిల్లు ఇటీవల అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. కావలి ఎమ్మెల్యే దగుమాటి కార్యాలయ నిర్వాహకులు ఇచ్చిన సమాచారం మేరకు గురువారం బాధిత కుటుంబానికి తక్షణ సహాయం మేరకు రిలీఫ్ కిట్లను అందజేశారు. ఈ రిలీఫ్ కిట్‌లో 35 పాత్రలతో కూడిన వంట సామాగ్రి, టార్పాలిన్, రెండు దుప్పట్లు తదితర వస్తువులు వున్నట్లు రెడ్‌క్రాస్ విపత్తు నిర్వహణ విభాగ కన్వీనర్ బీద లక్ష్మీనంద తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, అనిల్ పాల్గొన్నారు.



## ఎస్పై చొరవతో నిరసన విరమణ

**కోవూరు, సెప్టెంబరు 5 ప్రభా తవార్త :** ఈ టీచర్.. ఈ హెచ్ఎం మాకొద్దు అంటూ గుమ్మలదిబ్బ ఉన్న త పాఠశాలకు సంబంధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గురువారం పాఠశాల ఎదుట తీవ్రస్థాయిలో నిర సన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం వేల క్లాస్‌లకు కూడా వెళ్లకుండా పెద్దఎత్తున వీరంతా ధర్నాకు దిగడంతో ఆ ప్రాంతంలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. సమాచారం తెలుసుకున్న కోవూరు ఎస్పై రంగనాథ్ గౌడ్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ముందుగా ఆయన ఈ ధర్నాకు సంబంధించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులతో చర్చించారు. అసలు ఈ నిరసనకు కారణమైన తెలుగు ఉపాధ్యాయుడితో కూడా ఎస్పై మాట్లాడారు. అసలు తెలుగు క్లాస్‌లు సక్రమంగా ఈ ఉపాధ్యాయుడు చెప్పడని, క్లాస్‌కు వస్తే ఫోన్ చూసుకోవడమే తప్ప బోధించేది లేదని ఈ సందర్భంగా ఎస్పై పరిశీలనలో వెల్లడైంది. అనంతరం ఆయన ధర్నా చేస్తున్న తల్లిదండ్రులు, విద్యార్థులతో స్వయంగా మాట్లాడారు. మొత్తం ఈ సమస్యకు సంబంధించి ఒక అర్జీ రూపంలో తయారు చేసి దానిని మండల విద్యాశాఖ, జిల్లా విద్యాశాఖ , కలెక్టర్‌కు అందజేయాలని పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్‌కు సూచించారు. సమస్యలు వచ్చినప్పుడు వాటిని సానుకూలంగా పరిష్కరించుకోవాలే తప్ప ఈ విధమైన ధర్నాకు దిగడం వలన ప్రాథమిక దశ నుంచి విద్యార్థులకు ఒక రకమైన ద్వేషభావం కలిగే అవకాశం ఉంటుందన్నారు. ఇటువంటి పరిస్థితులు మరలా పునరావృతం కాకుండా విద్యాకమిటీ , తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలితో మాట్లాడి ఒక సానుకూల వాతావరణం సృష్టించుకోవాలని సూచించారు. అసలు విద్యార్థులకు పాఠాలు సక్రమంగా బోధించని ఉపాధ్యాయుడు, అతనికి వత్తాసు పలుకుతున్న హెచ్ఎం మాకు వద్దని ఈ మేరకు లిఖిత పూర్వకమైన అర్జీ రాసి ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని ఈ సందర్భంగా పాఠశాల కమిటీ ఛైర్మన్ స్వప్న తెలియజేశారు. అనంతరం ఎస్పై చొరవతో విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన కార్యక్రమాన్ని వాయిదా వేసి పిల్లలు పాఠశాలకు వెళ్లారు. మొత్తం మీద ఎస్పై చొరవతో నిరసన కార్యక్రమం ఆగడం పట్ల పలువురు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

